

# పేరు లేని కథ

**ఆ చెవిలోంచి ఈ చెవిలోకి దూసుకువస్తోంది సెగలు కక్కుతున్న వడగాలి రాత్రి తొమ్మిది ఐనా ఏమాత్రం చల్లబడలేదు దేశం కారుతున్న చెమటను చేతిగుడ్డకద్ది రిక్షాలోంచి దిగి, బస్సు దగ్గరకు నడిచాను 'అమ్మయ్య' ఎలాగైతేనేం**

చివరి బస్సు అందుకోగలిగానన్న తృప్తి నాకు కలిగింది ఆ బస్సు దొరకనంత మాత్రాన అవతల మునిగిందీ లేదు, దొరికినంత మాత్రాన పెద్దగా ఒరిగిందీ లేదు బస్సులోగూడ అట్టే జనం లేరు ఎయిగురైదుగురున్నారు నా కోసమే ఇంతసేపు ఆగినట్టు నేను ఎక్కగానే హారన్ మరొక్కసారి కొట్టి, బైల్దేరదీశాడు డ్రైవర్ కిటికీ ప్రక్క సీటులో స్థిమితంగా కూలబడి ఎదురుగా నుంచున్న కండక్టర్ చేతిలో పైసలు పెట్టి, గుంటూరుకు టిక్కెటివ్వమన్నాను బస్సు వూరు దాటి రోడ్డు పట్టింది సత్తెనపల్లి వీధి దీపాలు, ఇండ్ల దీపాలు వెనక్కు జారుకున్నాయి ఆ ప్రక్క, ఈ ప్రక్క సిపాయిల్లాగ నిలబడ్డ చెట్లు వాటి వెనుకగా ఎగుడు దిగుళ్ళలో, కంప, కసరులతో వున్న నేల ఊరు దాటాక కాస్త చల్లబడినట్లుంది నా ప్రాణానికి ఉన్న నలుగురికి టిక్కెట్లు యిచ్చి, డ్రైవర్ ప్రక్కకి చేరి కబుర్లు ప్రారంభించాడు కండక్టరు బస్సు జోరు పుంజుకొంది దానికన్న వేగంగా నా మనసు గుంటూరు పొలిమేరలు చేరింది


ఎన్నాళ్ళ క్రితం మాటలవి, చిన్ననాటి జ్ఞాపకాలు, సంఘటనలు నెమరుకువచ్చాయి గుంటూరు ప్రక్కనే వున్న మంగళగిరిలో పుట్టాను స్కూలు చదువంతా అక్కడే అద్దైన తరువాత గుంటూరు కాలేజీ జీవితం కాలేజీలో చదివిన మొదటి రెండేళ్ళు, రైల్లో వచ్చి పోవడం అదొక థ్రిల్ లైఫ్‌లో ఆ తరువాత డిగ్రీ చదువుకు మాత్రం గది తీసుకుని గుంటూరులోనే వున్నాను పట్టా వచ్చాక, రెండేళ్ళు ఎందరో దేవుళ్ళకు మొక్కుబడులు, ఎన్నో గుళ్ళు, ఇళ్ళ ప్రదక్షిణాలు మదరాసు రాష్ట్రం నుంచి విడిపడ్డారు ఆంధ్రులు విడిపడాలని పోట్లాడిన


# దీపావళి కథల పోటీలో రూ. 600 బహుమతి పొందిన కథ


వాళ్ళలో నేనుకూడ ఒకణ్ణి. మా వూళ్ళో లెవెల్ క్రాసింగ్ గేట్లమీద కూర్చుని నా అభిప్రాయాన్ని గాఢంగా వెలిబుచ్చాను. అమరజీవి ఆత్మశాంతికి, మంగళగిరి రైలు స్టేషన్‌లో లైట్లు పగల గొట్టానుగూడ. ఆయన త్యాగంతో అవతరించిన ఆంధ్రరాష్ట్ర ముఖ్య పట్టణంలో. నా పట్టా ముఖాన వ్రేలాడవేసుకుని వేట ప్రారంభించాను. అదృష్టం బాగుండి వెంటనే దొరికింది ఉద్యోగం కర్నూల్లో. మెల్లగా అందులో పాతుకుపోయాను. ఆ రోజుల్లోనే పెళ్ళి చేసి, ఉన్న కాస్త ఆస్తి అమ్మి, పుట్టిన వూరుతో చేతులు కడుక్కుని నాతో చేరారు మావాళ్ళు. పుట్టి పెరిగిన వూరు మీద, చదివిన వూరుమీద మొదట్లో మనసు పరుగెత్తేది. క్రొత్తల్లో ఒకటి రెండుసార్లు వెళ్ళి ఆ రోడ్లు ఇండ్లు, కొండలు, గుళ్ళు తనివితీరా కాళ్ళు—కళ్ళు పీకేలాగ తిరిగి తిరిగి చూశాను. ఇంతట్లోకి పిల్ల సంసారంలా మార్చారు రాజధానిని హైదరాబాదుకి. క్రొత్త దేశం, క్రొత్త రాష్ట్రం హైదరాబాదు వచ్చిననాటి నుంచి, ఈ పదిహేనేండ్లలో ఏ వూరు కదల లేదు. కారణం ఏమీలేదు. స్వంత వూరిలో మనని ఇప్పుడు గుర్తుపట్టేవారు లేరు — చదివిన వూరిలో తెలిసినవారెవరూ లేరు. ఈ ప్రాంతానికి రావడానికి పనేమీ పడలేదు. ఉన్న బరువు బాధ్యతలతో విహారయాత్రలాగ వెళ్ళివచ్చే ప్రసక్తే లేకపోయింది. దొరక్క దొరక్క ఈనాటికి ఎన్నో ఏళ్ళకు ప్రభుత్వ ఖర్చులతో, ప్రభుత్వ పనిమీద సత్తెనపల్లి రావలసివచ్చింది. ఎందుకో ఈసారి, టూర్ అంటే అది తమ జన్మహక్కని టూరు చేయడంలోని ఆర్టు అంతా తమదేనని, అనుకునే మా ఆఫీసు లోని ప్రబుద్ధులు, సత్తెనపల్లి పోవడానికి ముందుకు రాలేదు. బహుశః ఈ ఎండ వడగాలి చూసేమో లేదా తిండి తప్ప మరేమీ దొరకని ఈ ప్రోగాములో లైఫ్ లేదనో, ఏమైతేనేమి నన్ను పిలిచి, "నీది ఆ జిల్లా కదా! వస్తావా క్యాంపుకు" అని అడిగారు ఆఫీసర్. ఇంట్లో, ఒంట్లో ఇబ్బందులేమీ లేవు. సమయం దొరికింది కదా అని వెంటనే అంగీకరించాను. తీరా బైల్దేరే ముందు రోజు ఆఫీసర్ పిలిచి, నన్ను ముందు సత్తెనపల్లి వెళ్ళి ఆ పని చూసుకుని రిపోర్టుతో గుంటూరులో తనని కలుసుకోమన్నాడు. ఇక్కడ పని తొందర తొందరగా ముగించుకుని, కాగితాలు మడిచి, కలం జేబులో పెట్టేసరికి ఎనిమిది గంటలు కొట్టారు. ఈ పూటకు ఆగి, ప్రొద్దున్నే పోవచ్చన్నాకూడ వినక, ఈ లాస్ట్ బస్సులో బైల్దేరాను. రాత్రి, పదిన్నర, పదకొండు గంటలకు గుంటూరు చేరి, ఏ లాడ్జిలోనన్నా తల దాచుకుని రేపు పది గంటలకు తిన్నగా కలెక్టరుగారి ఆఫీసులో మా ఆఫీసర్‌ను కలుసుకుని, ఆయనకీ రిపోర్టిచ్చి, గబగబా పాత రోడ్లు నాలుగు ఒక చుట్టు చుట్టి, సాయంత్రం వేళకు మంగళగిరి చేరి స్వామి దర్శనం చేసుకుని, వెంటనే విజయవాడ వెళ్ళి ఎల్లుండికల్లా హైదరాబాద్ వెళ్ళాలి. ఇదీ నా ప్రోగ్రామ్.

అప్పుడే చాలా దూరం వచ్చేసిందిలాగుంది బస్సు. కుడిప్రక్కన ఎత్తుగా కొండలు, ప్రక్కనే రైలురోడ్డు, దూరంగా సిగ్నల్ లైట్లు 'ఎక్కడ కొచ్చామూ?' అని నా జ్ఞాపకశక్తికి పరీక్ష పెట్టాను. అవి పేరేచెర్ల కొండలు కావుకదా! అంటే దాదాపు గుంటూరులో పడ్డట్లే. ఓ సెలింజను చెవులు చిల్లులు పడేలా అరుస్తూ గూడ్సు వాగన్లను లాగలేక, లాగలేక లాగుతోంది గుంటూరు దిశకు. పేరేచెర్ల అయితే, లెవెల్ క్రాసింగ్ రావాలే! ఇంకా రాలేదేమిటని చీకట్లోకి కళ్ళు చిట్లించి చూస్తున్నాను. మరో నిముషం గడిచేసరికి, చిన్న కుదుపుతో బస్సు ఆగింది. ఎదురుగా కొన్ని లారీలు గూడ ఆగివున్నాయి. అనుమాన మెందుకని, ఎవరినైనా అడుగుదామని బస్సులోకి చూశాను. ఎప్పుడు దిగిపోయారో ఏమో వేరే ప్రయాణీకులు. ఎవ్వరూ లేరు. డ్రైవరు బీడీ వెలిగించాడు. కండక్టర్ పక్కనే కూర్చునివున్నాడు. ముందు సీట్లోకి జరిగి, "ఎందాక వచ్చాము కండక్టరుగారూ!" అని అడిగాను. నా ముఖంవంక ఒక్కక్షణం చూసి, "పేరేచర్ల గేటుదాక" అని మరో ప్రశ్న వేసే అవకాశం యివ్వకుండా సమాధానం ఇచ్చాడు.

ఆవులించి చిటికవేసి, టైము చూశాను. పది దాటి పరుగెత్తుతోంది సమయం. గంటలో యింత దూరం వచ్చేశాడంటే ఈ డ్రైవర్ మంచి జోరుగానైనా వచ్చివుండాలి. లేదా రోడ్లు, బస్సులు బాగుపడన్నా వుండాలి. మునుపు యీ దూరం గంటన్నరపైగా నడిచేవి బస్సులు. 'అబ్బో' ఫరవాలేదు. మనవాళ్ళు పురోగమిస్తున్నారు అనుకున్నాను. రైలు వెళ్ళినా గేటు తెరవలేదు ఏమయిందో ఏమో. ఇంకేదో బండి గుంటూరు నుంచి వస్తోందిట. తీసి మళ్ళీ వేయటం యెందుకని, అలాగే వుంచారు గేటుని రైల్వేవారు. ఊరి ముందుకు వచ్చి బోర్లా పడ్డట్లైంది నా పని. ఆ గేటు దాటి, పదడుగులు వేస్తామో లేమో, క్రొత్తగా కట్టిన పి. జి. సెంటర్, లైలా పబ్లిక్ స్కూలు వున్నాయిట. ఇవి ఈమధ్యలో వచ్చినవి సుమండీ! నేను చదువుకునేరోజుల్లో, అక్కడ వానలు సరిగ్గా పడితే, జొన్నలు పండే పొలాలుండేవి. నాలుగైదు ఒకమోస్తరు మామిడితోట లుండేవి. మామిడితోటలంటే నాకు ఓంకారం మాష్టరు జ్ఞాపకం వస్తారు. ఓంకారం మాష్టరింట్లో గది తీసుకుని కాలేజీ చదువులు వెలగబెట్టే రోజులు. బస్తీకి అలవాటుపడ్డ మనసు సెలవుల్లో కూడ యింటికి పోనీయలేదు. అవి — ఇవి వంకలు చెప్పి గుంటూరులోనే వున్నాను. ఓంకారంగారు యెంతో కలుపుగోరు మనిషి. ఆవకాయ పెడితే ఒకేచెట్టు కాయ పెట్టాలనేది ఆయన సిద్ధాంతం. బజారులో కొంటే నమ్మకంలేదు కనుక, తోటలకు వెళ్ళి నచ్చిన కాయ కోయించి తీసుకువస్తాడు ప్రతిసారి. ఆ ఏడు యిద్దరం చెరొక సైకిల్‌మీద శంకర్‌విలాస్‌లో డబుల్ టిఫిన్ పట్టించి పేరేచర్ల తోటల్లో మంచి కాయ వుందంటే అడ్డదారిన పడ్డాము. కొండలు, గట్రా క్రొత్తకాకపోయినా అదొక సరదా నాకు. కొండల నెక్కేయాలని. కాయలు బేరంచేసి కోసి, బస్తాలోవేసి వెనక కట్టి బయలుదేరాము. అందాక బాగానేవుంది. రోడ్డు వెంబడి పోదాం మాష్టారు అంటే చుట్టూ అవుతుంది. డొంకవెంబడి అడ్డంగా కొట్టేదాం అన్నాడు. సగం దూరం వచ్చామోలేదో సైకిల్లో గాలి పోయింది. అక్కడినుంచి లబోదిబోమంటూ యింటికి చేరేసరికి ఎండంతా మాపాలయింది. అక్కడ యిప్పుడు యెన్నో బిల్డింగ్‌లు లేచాయిట. దాదాపు గుంటూరులో కలిసిందట. నల్లపాడు గుంటూరు పురపాలకసంఘంలో చేరిందట. అటు గుంటూరు నంబూరు స్టేషన్‌తో కలిసిందట. వేరే దిక్కున చేబ్రోలుతో చేరిపోయిందట. కాగే నూనెలో వేయగానే,







# దిబ్బూ దిబ్బూ దీపావళి! మళ్ళీవచ్చే నాగుల చవితి!!

దీపావళి వెళ్లిన 4వ రోజున దక్షిణాదిన **నాగుల చవితి** పండుగ చేసుకుంటున్నారు. ఉత్తరాదిన 5వ రోజున **నాగ పంచమి** చేసుకుంటారు...నాగుపాము పుట్టలో పాలు, ఫలహారాలు వేసి దీప ధూపారాధనలు చేసి — పాము పుట్టమీద మన్నును "పుట్ట బంగారం"గాతీసి చెవికి పెట్టుకుంటారు! — ఈ ఫొటోలు పంపినవారు : కె. సత్యనారాయణ ప్రసాద్ [నూజివీడు]

## దీపావళి బహుమతి కథ

ఇంతకాస్త ఇంతయే మలబారు అప్పడంలాగ. ఎంతో పెరిగిందట. ఎన్నో విధాల వృద్ధి చెందిందట. అప్పుడప్పుడు వచ్చే మనుషులు చెప్పే సమాచారాలతో ఆ పట్టణ ప్రగతిని మనసులో చిత్రించుకుంటూనే వున్నాను. కాని దానిని కళ్ళారా చూసే భాగ్యం మాత్రం ఈనాటికి లభించింది. అందుకేమరి, నేను గుంటూరు చేరటానికి తొందరపడ్డది.

చెవులు చిల్లులుపడేలాగున్న రైలు కూత, దానివెంబడి పెద్ద శబ్దాలు నా ఆలోచనలకి అంతరాయం కలిగించాయి. ఎంత రైలు అయితే మాత్రం అంత శబ్దమా పిడుగులు పడ్డట్లు. నల్లాటి పొగ, ఎర్రటి మంట ఎదురుగ కనిపించింది. బలవంతాన ఆపినట్లుగా రైలు ఆగింది. సరిగా, లెవెల్‌క్రాసింగ్ మీద బండి పట్టాలు తప్పింది. మధ్య పెట్టె పట్టాలు తప్పి, పట్టాల కడ్డంబడి మొండికెత్తిన ఎద్దులా కూలబడ్డది. దాంట్లో మానె పదార్థాలు ఉన్నట్లున్నాయి; అంటుకొని మంటలురేగాయి. స్టేషన్ నుండి సిబ్బంది వచ్చింది హంగు — ఆర్భాటంతో. గూడ్సుబండి అవడంతో ప్రమాదం అన్న బాధ యెవరిలో కలగలేదు. రైలును విడగొట్టే వారి తంటాలు వారు పడుతున్నారు.

బీడి కాలుస్తూ చెట్టుక్రింద నించున్న డ్రైవర్ కండక్టరు ఆ మంటల వెలుగులో కనిపించారు. మెల్లగా దగ్గరకు చేరాను. నా ప్రయాణానికి ఇక్కడ 'కామా' పడింది. ముందు గత్యంతరం ఏమిటని మళ్ళీ అడిగాను. అది అంతా బాగయి, గేటు తెరిస్తేకానీ అటూ యిటూ రాకపోకలు సాగవని అందాకా మన పని ఇంతేనని వాళ్ళన్నారు. గేటు తెరవడం ఎప్పటికి అవుతుందో ఏమో పగలయినా అయితే, అవతలకి దాటివెళ్లితే యెలాగెలాగో చేరుకోవచ్చు. రాత్రి పదకొండు దాటుతోంది. ఏమి చేయాలి, మెల్లగా బస్సు యెక్కి ఏదైనా ఉపాయం ఆలోచిస్తున్నాను.

ఇంతట్లోకి డ్రైవర్, కండెక్టరు నాదగ్గర కొచ్చి, ముఖంలోకి చూసి "మీరు సహకరిస్తే మనం గుంటూరు చేరే ఉపాయం వుంది" అన్నారు.

"తప్పనిసరిగా వారికి 'నా సహాయం పూర్తిగా' ఇస్తానన్నాను. అక్కడనుంచి అడ్డదారిన అంటే బండ్ల బాటవెంబడి, కొంత దూరం పోతే అక్కడినుండి సులువుగా చేరుకోవచ్చని, కానీ గవర్నమెంటు బండి అవడంతో ఈ సంగతి యెవరికయినా తెలిస్తే వాళ్లిద్దరి కొంప మునుగుతుందని, వాళ్ళకేవో అర్జంటు పనులున్నాయని, నేను కనుక సహకరిస్తే బయలు దేరుదామన్నాడు. సరేననక తప్పలేదు. "దొంక దారంటున్నావు కాస్త ఆలస్యం అయినా ఫరవాలేదు జాగ్రత్త" అని చెప్పి, ఈ దారివెంబడి పోతే ఆ పి. జి. సెంటరు వగైరాలు చూడలేక పోతున్నాననే బాధతో పక్కనే కదులుతున్న కొండ వెనుక, దాక్కుంటున్న చంద్రుణ్ణి చూస్తూ కూర్చున్నాను. తిన్న తిండి వంటపట్టేలా యెత్తి యెత్తి కుదేస్తున్నది బస్సు. బాలింతలా మెల్లగా నడుస్తోంది ముందుకు. చిన్న కునుకుపట్టింది.

కళ్ళు తెరిచేసరికి మళ్లీ చంద్రుడు ఎప్పుడు వచ్చాడో ఏమో వెన్నెల విరగకాస్తోంది. రోడ్డుమీద వున్నాము. బస్సు ఆపి, యెదురుగా వున్నవాళ్ళతో ఏదో మాట్లాడుతున్నాడు డ్రైవరు. వాళ్ల పెదవుల కదలికలు వెన్నెల వెలుగులో కనపడుతున్నా మాటలు వినిపించడంలేదు. చుట్టూ కాంక్రీటు కలిపే మిషన్ల ధ్వని, రాళ్ళు పగులగొడుతున్న ధ్వని మనుషులుగూడ చాలమంది వున్నారు. ఏదో పెద్ద భవంతి కడుతున్నారు. రోడ్లు అవి క్రొత్తగా వేసినట్లున్నాయి. ఎన్నో లైట్లు వెలుగుతున్నాయి. కానీ వెలుగుమాత్రం వెన్నెలకన్నా యెక్కువలేదు.

ఇంతట్లోకి డ్రైవరుగారు నన్ను పిలిచారు దగ్గరకు రమ్మని. 'ఇందాకా వచ్చిన తరువాత ఇదేదో కొత్తరోడ్డు యెదురయిందని, ఎదురుగా వున్న కూలీలను దారి ఎటని అడిగితే, వాళ్ళు చెప్పేది తమకు అర్థంకాలేదని నన్ను కాస్త అడిగి చూడమని చెప్పారు.

వాళ్లతో మాట్లాడి ప్రయోజనంలేక క్రిందికి దిగి, ఇంకెవరినైనా అడుగుదామని, వాళ్ళు దారి చూపిస్తూంటే ముందుకు నడిచాను. చేతిలో ఏదో కాగితాలు వున్నాయి — ఇద్దరు పట్టుకుని, మంచంటే పెనిసిలుతో దానిమీద ఏదో చూపిస్తున్నాడు టోపి పెట్టుకుని నిండుసూటులో ఒక వ్యక్తి. దగ్గరకు వెళ్ళి నమస్కారంచేసి, మరి సమాధానంకోసం ఎదురుచూసాను. వాళ్ళు నన్ను చూసినట్లులేరు. వారిలో వారు ఏదో తర్జన భర్జన పడుతున్నారు. వాళ్ల దృష్టిని నావైపు మళ్లించుకునేందుకు, మెల్లగా పొడిగా దగ్గాను

ముగ్గురూ నావేపు తిరిగారు. ప్రశ్నార్థకంగా నా వెనుకనున్న కూలీలవేపు చూశారు. నాకు నేనే పరిచయం చేసుకుని, పరిస్థితి వివరించి, దారి చెప్పవలసిందిగా రెండుముక్కల్లో అడిగాను.

వారి ఆలోచనలకి అంతరాయం కలిగిందేమో అదోలా ముఖంపెట్టి, ప్రక్కకి చెయ్యి చాపి, చూపి, అటు తీసుకుపొమ్మన్నారు. నాకు అతనిని చూస్తే ఎక్కడో చూసిన జ్ఞాపకం వచ్చింది. అవును నిజంగానే వాడే హనుమంతు. మా వూరి వాడే. అవును. నాకన్న రెండేళ్ళు చిన్న. నేను ఖాళీగా తిరిగే రోజుల్లో వాడు ఇంటరు ఫస్టు క్లాసులో పాసయ్యాడు. తరువాత ఇంజనీరింగ్‌కు వెళ్ళాడు. అటు తరువాత వాడి వివరాలు తెలియ లేదు. కానీ ఆమధ్య ఎవరో, వీడు పనిచేస్తున్న ప్రాజెక్టులో ప్రమాదంలో చిక్కుకుని చనిపోయా డన్నారు. అయితే అది నిజం కాదన్నమాట. వాడు బ్రతికి వున్నందుకు ఒక మూల సంతోషించినా, నన్ను చూసి గుర్తుపట్టకపోగా సమాధానంకూడ సరిగా యివ్వకపోవడంతో వాడితో చుట్టరికం తిరుగ తోడాలనిపించలేదు; అధికారంలో వున్నట్టు న్నాడు. హోదా అలాంటిది మరి. నాకు కావల సింది వేరు. వీళ్ళతో పని ఏమిటని కూలీలు దారి చూపిస్తే ముందుకు నడిచాను.

పది బారల దూరం పోయినాక ఒక చిన్న ఆఫీసులోకి తీసుకుపోయారు. నాకు ఆ మసక వెలుతురులో దాని పేరు సరిగా కనబడలేదు. ఎదురుగా కుర్చీలోవున్న మనిషికి విష్ చేసి, వచ్చిన పని చెప్పాను. తల వంచుకుని, పనేదో చూస్తున్న వాడు తల ఎత్తి, నావంక వింతగా చూసి, నా భాష అర్థం కానట్టు చూసాడు. నేను పరీక్షగా అతని ముఖంలోకి చూసాను. అవునూ... వీడుకూడ తెలిసినవాడే. అయితే, ఎప్పుడిదో బాల్య స్నేహం. తల ఒకసారి గోక్కుని, వాడు గుర్తు పట్టకపోయుండొచ్చని నా గురించి చెప్పాను. ఉలకకుండా, పలకకుండా కళ్ళు అటు యిటూ విచిత్రంగా త్రిప్పి, రెప్పలు టపటప లాడించి ఎదురుగా చేతులు కట్టుకున్న మరొక్కరితో, ఏదో సంజ్ఞ చేసి, అతనివెంట నన్ను పొమ్మని చేతులతో చెప్పాడు.

కలయో, వైష్ణవమాయయో అన్నట్టుంది. ఇక్కడివాళ్ళ వాలకం చూస్తే నాకేదో వింతగా వుంది. మనం అడిగినదానికి సమాధానం చెప్పితే, ముత్యాలు రాలుతున్నట్లున్నాయి చేతలు. అయ్యో! మాకు తెలియదు నీ దారిన పో అంటే నెత్తి గోక్కుంటూ నా దారిన పోతా. అలాగనకుండా, ఎంతో మర్యాదస్తుల్లాగ "సీదా చలో" అన్న రీతిలో సమాధానాలు చూపిస్తున్నాడు. నాలిక పిడచకట్టుకుపోతోంది. ఇందాకటి వడగాలి ఎక్కడ మాయమయిందో కాసి ఏ గాలి లేదు. వెన్నెల చల్లదనం వేడిని తగ్గించింది. ప్రక్కనే నడుస్తున్న అతన్ని చేత్తో తట్టి నేనుకూడ మూగ భాషలోనే త్రాగేందుకు కాసిని నీళ్ళు కావాలని అడిగాను.

ప్రక్కనే హోటలులాంటి దాంట్లోకి తీసుకు పోయాడు నన్ను. ఎదురుగా గ్లాసులో చల్లని నీళ్ళతో ఒకతను వున్నాడు. గ్లాస్ తీసుకుని,



తృప్తిగా త్రాగి కృతజ్ఞతతో అతనివంక చూసాను. అంతే నాకు ఆశ్చర్యం వేసింది. అతను ముమ్మాటికి "రామయ్యరే" గుంటూరులో నేను చదువుకునే రోజుల్లో చిన్న హోటల్ పెట్టాడు. అక్కడ తప్ప వేరే హోటల్లో, భోజనం నే నెరగను. కర్నూలు వెళ్లిన తరువాత అయ్యర్ హోటల్ యెత్తేశాడని తెలిసింది. ముసలితనంగూడ వచ్చింది గదా పాపం! చేయలేక మానేశాడని సరిపుచ్చు కున్నాను. ముక్కముక్కలాగున్నా డిప్పటికి. మసక చీకటిలో సరిగా కనిపించలేదు. ఏమిటో ఈ వెధవ గోల. ఎక్కడ చూసినా ఈ గుడ్డి లైట్లు వాడుతున్నారు హైదరాబాదు బారుల్లోలాగ. కళ్ళు నులుముకుని చూశాను. సందేహం లేదు అయ్యరే. పలకరించబోతే, అంతలో వెళ్లిపోయాడు అయ్యరు. కమ్మటి వంటకాల వాసన వస్తోంది లోపలనుంచి. కాస్త ప్రాణం కుదుటపడిందో ఏమో వెంటనే లేవబుద్ధి వేయలేదు. ముక్కులు ఎగరవేస్తూ, నాలుక చప్పరిస్తూ, అయ్యరు పూర్వపు రుచులు జ్ఞాపకం తెచ్చుకుంటున్నాను. ఐనా యీ అర్ధ రాత్రి వంటలేమిటని, అనుమానం వచ్చి టైమ్ కోసం రిస్టువాచీ చూడబోయాను. వెధవ లైటు. సరిగ్గా కనబడ్డంలేదు. పైకి చూశాను. పెద్ద దీపం వుంది. అగి వెలిగించుకుని కూర్చోవ కూడదూ అని అనుకుని, దాని స్విచ్ ఎక్కడుందో అని నాలుగు గోడలు కలయచూశాను. నాకు కనబడలేదు సరికదా అటు యిటూ తల గిరగిరా త్రిప్పేసరికి, అంతకుముందు పూరి వున్న నీళ్ళు నోటినుంచి జారినవి క్రిందకు. అది చూసి ప్రక్క నున్నతను ఏమనుకున్నాడో ఏమో లోపల కెళ్లి, ఒక పళ్లెం నిండా రకరకాల భక్ష్యాలు తెచ్చాడు. అకాలమైనా నాటి కమ్మటి వాసనలు నన్ను వుండనివ్వలేదు. అవి ఏ రకం పిండివంటలోకూడ నాకు సరిగ్గా కంటికి ఆ వెలుగులో కనబడలేదు. చేతికందినది తీసుకుని, నోట్లో వేసుకున్నాను. రామయ్యరు తన జీవితంలో ఈ విధంగా చేసి వుండరని, గట్టిగా చెప్పగలను. ఆ వేళప్పుడు అది ఎవరికోసం ప్రత్యేకంగా చేసాడో ఏమో. నా జన్మలో యింతవరకు ఎరగను ఆ రుచి. తెలియకుండా ఒకదానివెంట ఒకటి లోపలికి పోయాయి. భుక్తాయాసం చెప్పింది నేనెంతగా తిన్నది. రామయ్యకు మనసులో కృతజ్ఞత చెప్పకుంటూ లోపలి కెళ్లిన మనిషి వచ్చేలోగా కాస్త నడుం వెనక్కు వాలుద్దామని చేరగిల పడ్డాను.

అయ్యరు హోటల్లో తినే రోజుల్లో అనేవాణ్ణి "సంసారులకు నీ తిండి రుచి చూపావా వాళ్ల పెళ్లాలకు విడాకులిచ్చి, నీదగ్గర మకాంవేస్తారని." సంసారం — పెళ్లాం అనేప్పటికి, లీల జ్ఞాపకం వచ్చింది. చంటివాణ్ణి జోలకొట్టి, అన్నీ చక్కబెట్టుకుని వచ్చేదాక ఆగలేకపోయేవాణ్ణి. 'కాస్త వుండండి. పొడరద్దుకుని వస్తా'న్నా వినిపించుకునేవాణ్ణికాదు. మరి ఆ తొందరంతా ఈ నాలుగురోజుల్నించి ఏమైందో ఏమో. నా ఆలోచనలకు నాకే నవ్వు వచ్చింది. నాలో నేను

ముసిముసిగా నవ్వుకుంటున్న నన్ను చూసి, యెదురుగా నిలబడ్డ మనిషి, ఏమనుకున్నాడో ఏమో తనవెంట రమ్మని పిలిచాడు.

ఎదురుగా, వున్నదానిని చూస్తే ఏమనాలో అర్థంకాలేదు నాకు. అటు ప్రాచీన సాంప్రదాయం కాదు, ఇటు నవీన పోకడకాదు. వాస్తవానికి — ఊహకు నడుమ వున్నట్టుంది ఆ భవంతి. వాకిలి దగ్గర వున్నవారు స్వాగతం పలుకుతున్న రీతిలో పక్కకు తొలగి తలుపులు తీసారు. ఎదురుగా విశాలమైన హాలు, దానికి అటూయిటూ రకరకాల అలంకరణలు. హాలు మధ్యలో ఇంగ్లీషు సినిమాలోని కోటీశ్వరుల యింట్లో ఫర్నీచర్ ఫక్కీలో వున్నాయి. ఒక సోఫాలో కూర్చోబెట్టి లోనికెళ్ళాడు; వెంట వచ్చినతను. హాలు అంతా పరకాయించి చూస్తూ, వచ్చిన పనేమిటో జ్ఞాపకం తెచ్చుకో ప్రయత్నిస్తున్నాను. మరో క్షణంలో మరో యిద్దరు వ్యక్తులు వచ్చి ప్రక్క గదిలోకి తీసుకెళ్లారు. దాన్ని గది అనేకన్నా, రాజ శయనాగారం అంటే బాగుంటుందేమో. మధ్యలో మంచం. మత్తెక్కించే వాసనలు. ఎదురుగావున్న మంచాన్ని చూసేసరికి బడలిక నన్నావరించేసింది. ఒక్కక్షణం కునుకుతీస్తే బాగుణ్ణు అనిపించి, మంచం యెక్కాను. ఆ మెత్తదనం నన్ను మత్తెక్కించింది. మనసులో ఏవో చిలిపికోరికలు కలిగాయి. ఇన్ని వసతులు కలిగాక, ఆ ఒక్కటిగూడ తీరితే ఎంత బాగుణ్ణు అనిపించింది. మనసులోని కోరిక మనసులోనే వుండగానే, బిలబిలలాడుతూ ఐదారుగురు సుందరాంగనలు వచ్చారు వివిధ పానీయాలు — ఫలాలతో. వచ్చిన అవకాశం విడుచుకునేంత అవివేకం నాలో లేదు.

అలసి పడివున్న నాకు ఏదో జ్ఞాపకం వచ్చి ఝెళ్లున కొరడాదెబ్బ తిన్నవాడిలా లేచాను. చుట్టూ సుందరాంగనలు ఆదమరచి వున్నారు. గాజు కూజాలోని నీళ్లు కాసిని గ్లాసులో కుమ్మరించుకుని త్రాగి లేచి ఒళ్లు సర్దుకుని, బైటకొచ్చాను. ఇప్పుడు ఇందాకటికన్న కాస్త వెలుగు వచ్చింది. టైమ్ చూస్తే ఐదు గంటలు కావస్తోంది.

అప్పటికి జ్ఞాపకం వచ్చింది బస్సు — బస్సులోని నా సరంజామా. ఒకవేళ కనుక బస్సు వెళ్లిపోయిందా కాగితాలన్నీ దాన్లోనే వున్నాయి. అవి లేకపోయాయా నా పని గోవిందా. ఒక్కసారిగా భయంపుట్టింది నాలో. గుండె దడదడతో బస్సువైపు పరుగుతీసాను. రాత్రి బస్సు ఆగినచోట లేదు. ఎవరో యిద్దరు మనుషులు నా సంచి, కాగితాలకట్ట వుంచిన ఫైలు పట్టుకుని యెదురు వచ్చారు. 'హమ్మయ్య' బస్సు పోతేపోయింది ఫైలు దొరికింది. ఎలాగెలాగోలా గుంటూరు తెల్లవారితే చేరవచ్చన్న ధైర్యం కలిగింది.

అప్పటికి — అక్కడి మనుషుల నోట్లోనుంచి రెండు మాటలు వచ్చాయి. ఎదురుగ రోడ్డు చూపించి, ఒక మైలు నడిస్తే నల్లపాడు వస్తుందని అక్కడినుంచి సిటీబస్సులు, రిక్షాలు మొదలయినవి వున్నవని చెప్పి నన్ను రోడ్డెక్కించి వెనుకకు పోయారు.

తూర్పు దిక్కు మెలమెల్లగా కాంతి పుంజ

కుంటోంది. దూరంగా ఎక్కడో రేడియోలోంచి ఆకాశవాణి సిగ్నెల్సు వినవస్తున్నాయి. ఎదురుగ వచ్చే పశువులు, చెంబులతో వచ్చే మనుష్యలను దాటుకుంటూ ఊరిమధ్యకు వచ్చాను. చిన్న టీ దుకాణం వుంది. బల్లలు గుడ్డతో తుడుస్తున్నాడు యజమాని. మెల్లగా వెళ్లి గుంటూరుకు వెళ్లేందుకు సిటీబస్సు ఎన్ని గంటలకు వస్తుందని అడిగాను. పది నిముషాలలో వుందని చెప్పి తన పనిలో తను మునిగిపోయాడు.

నిజంగానే ఎంతో మారింది గుంటూరు. మారిందని విన్నాను. కానీ యింతలాగ మారిందని వినలేదు. అయిదు ఆరు అంతస్తుల భవనాలు లేచాయి. రోడ్లుకూడ హైదరాబాద్ రోడ్లకు ఏమాత్రం తీసిపోలేదు. ఏమిటో గుంటూరు పూర్వపు ప్రశాంతతకి దూరమయిందనిపిస్తోంది నాకు. ఎదురుగా సిటీబస్సులు, ఎన్నో వచ్చాయి. పేర్లు చూస్తూంటే నాకు ఆ పేటలు ఎక్కడున్నవో గుర్తుకు రావటంలేదు. ఆగిపోయిన బస్సులోంచి దిగుతున్న నన్ను ఎక్కడకు పోవాలని అడిగాడు కండక్టరు. కలెక్టరు ఆఫీసుకు, అని చెప్పాను. ఇక్కడే వుంటే కలెక్టరు ఆఫీసుకు పోయే బస్సు వస్తుందని, నెంబరు తొంభైఏడు అని చెప్పాడు. ఆశ్చర్యం వేసింది. హైదరాబాద్ లాగా యిక్కడకూడ యిన్ని రూట్లు ఎప్పుడు వెలిసాయా అని. అయినా అప్పుడే ఆఫీసుకు వెళ్లి చేసేదేముందని ఎదురుగ వున్న "స్వాగత్"లో కాఫీ సేవించి బైటపడేసరికి ఏడున్నర అయింది. అప్పటికి యిప్పటికి జిన్నాటవరు ఒకేలాగుంది. అలా నడుచుకుంటూ మెల్లగాపోతే కాస్త ఊరు చూసినట్లుంటుందని మెల్లగా నడక సాగించాను.

ఆంధ్రుల ఆరంభ శూరత్వం కొట్టవచ్చినట్లు కనబడింది నాకు. లేకపోతే ఏమిటండీ! ఆంధ్రోద్యమం — ఆంధ్రోద్యమం అని నిన్న మొన్నదాక తెగ అల్లరిచేసి యిప్పుడు కిమ్మనకుండా వూరుకున్నారు. ఎదురుగా గుంటూరు కార్పొరేషన్ ఆఫీసు అని బోర్డు చూసి కాస్త విస్తుపోయాను. మునిసిపాలిటీ కాస్తా కార్పొరేషన్ ఎప్పుడయిందా?' అని. ఇటువంటి అభివృద్ధి పనులు ప్రభుత్వం చాల త్వరగా చేస్తుంటుంది. కనుక దాన్నిగురించి అట్టే పట్టించుకోకుండా ముందుకు నడిచాను. గాంధీపార్కు. కాస్త చెట్లు పచ్చగా వున్నాయి. ఎండ చిటపటలాడుతూ గుంటూరు ఉనికి గుర్తుకు తెచ్చింది. ఎదురుగా హిందూ కాలేజి. నాటికి నేటికి కాలపు ఒరిపిడికి అరగకుండా నిలబడి వున్నది. విద్య ప్రసాదించిన మహాతల్లికి మదిలో జోహార్లు అర్పించాను.

పూర్వం అక్కడ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి వుండేది. దాని స్థానంలో పెద్ద బిల్డింగ్ కట్టారు. సహాయ డైరెక్టర్ కార్యాలయం వ్యవసాయశాఖ అని వుంది. దానిమీద ఆంధ్ర ప్రభుత్వం అన్న మాట చూసేసరికి ఆంధ్రుల వీరత్వానికి నవ్వు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ అన్న పదాన్ని తుడిపి ఆంధ్ర అని రాసేసినంతమాత్రాన ఏదో సాధించామని తృప్తిపడ్డ మనవాళ్ళని చూస్తే ఏడవలేక నవ్వొచ్చేస్తుంది. ఈ మాటే పైకి అన్నానో నన్నొక సమైక్యవాదినని, యెక్కడ వెంటబడతారో నని, గుట్టుచప్పుడు కాకుండా ముందుకు నడిచాను.

మెల్లగా పది గంటల వేళకి, కలెక్టరుగారి ఆఫీసుకి చేరాను. కలెక్టరుగారు ఖచ్చితంగా పదిన్నరకి వస్తారని తెలిసింది. అక్కడికి వున్న జవానును మా ఆఫీసరు ఉనికి గురించి అడిగాను. తనకు తెలియదు. పి. ఎ. గారిని అడగవలసిందని చెప్పి నాకొక కుర్చీ చూపించాడు. పి.ఏ. గారు వచ్చారని నన్ను లోపలకు పొమ్మని చెప్పాడా జవాను. లోపలకు పోయి, సంగతి అంతా చెప్పి మా ఆఫీసరుగారి ఉనికి గురించి విచారించాను. ఆయన నొసటికి భ్రుకుటి ముడిచి ఆలోచనగా చూసి మా ఆఫీసరుగారి రాక గురించి తనకి ఏవిధమైన సమాచారం తెలియదని చెప్పారు. అభ్యంతరం లేకపోతే ఆ రిపోర్టు ఏదో యిస్తే అది కలెక్టరుగారికి యిస్తామని చెప్పారు. చేతిలోని ఫైలు తీసి వారి యెదుట పెట్టాను. మెల్లగా చేతిలోకి తీసుకుని ఫైలు తెరచి చూస్తున్నారు. అదేమోగాని ఆయన ముఖకవళికలు మారాయి. నుదుట చెమటపట్టింది. చేతులు కొద్దిగా వణుకుడు ప్రారంభమయింది. ఆయన తంతు చూస్తే నాకు కాస్త అనుమానం వచ్చింది. ఆ ఫైలు విషయంలో ఆయన ప్రమేయంకూడా లేదుకదా అని. ఫైలు క్రిందపెట్టి నా మొహం వంక కళ్లార్పకుండా చూసి మాటలకోసం తడువుకొంటున్నారు. దిగచెమటలు కారుతున్నాయి. "మీరు, మీరు" అంటూ అలాగే స్పృహతప్పి పోయారు. ఖంగారుపడి ముందుగా ఆ ఫైలు ఇవతలికి తీసుకుని బంట్రోతుని పిలిచాను. అప్పుడప్పుడే వస్తున్న ఆఫీసు జనం గుమికూడారు. నీళ్లు చిలకరిస్తున్నారు ముఖంమీద. డాక్టరుకు ఫోన్ చేసారు యెవరో. ఎవరికి తోచిన ప్రథమ చికిత్స వాళ్లు చేస్తున్నారు. ఇంతలో కలెక్టరుగారే వచ్చారు సంగతి తెలిసి.

అందరూ దూరంగా తొలిగారు. డాక్టరు వచ్చి అంబులెన్సులో పి. ఏ. గారిని తీసుకు



# తమిళ చిత్రరంగంలో వచ్చిన "మార్పు" మనకు రాదా?

ఒకప్పుడు తమిళ చిత్ర రంగంలో ''హీరో ద్వయం'' చిత్రాలకు మాత్రమే ప్రేక్షకుల ఆదరణ లభించేది. వాళ్ల చిత్రాలను మాత్రమే పంపిణీ దారులు అభిలషించేవారు. వారి చిత్రాలను కొనేవాళ్లు.

కొన్నేళ్లు అలా గడిచిన తమిళ చిత్ర పరిశ్రమ 1972—75 ప్రాంతంలో అనేక సమస్యలకు గురికావడం... పరిశ్రమ వుంటుందా... వుండదా అనేడి సంశయం జనించడం సినిమా జగమెరిగిన నిజం.

''1976—1977''లో సడన్ చేంజ్ రావడం గమనార్హం. కొత్తతరహా చిత్రాలను, లఘు బడ్జెట్ చిత్రాలను ప్రేక్షకులతోబాటు... డిస్ట్రిబ్యూటర్లు ఆదరించడం చిత్ర నిర్మాతలలో నూతనోత్సాహానికి దారితీసింది.


అలాంటి ''మార్పు'' మన రంగంలో ఎప్పుడు వస్తుందో ఆ దేవుడికే ఎరుక!

"ఓ మనిషి తిరిగిచూడు... ఊరుమ్మడి బ్రతుకులు...అంతులేని కథ...చిలకమ్మ చెప్పింది'' వంటి వుత్తమ జాతి చిత్రాలను మన ప్రేక్షకులు ఆదరిస్తున్న నిజాన్ని కళ్లారా చూస్తున్న మన దర్శకులు — నిర్మాతలు అలాంటి చిత్రాలను అందించే ప్రయత్నంలో ఫల ప్రదులు కావాలంటే... పంపిణీదారుల గ్రీన్ సిగ్నల్ అవశ్యం లభించాలి.

ఒక హీరో చిత్రం దెబ్బతింటే... ఆ నిర్మాత కొన్ని సంవత్సరాలు ఆర్థికంగా కోలుకోవడం ఎంత కష్టమో అందరికీ తెలుసు.

ఒక కథానాయకుడికి యిచ్చే పారితోషికంతో చిన్న చిన్న తారలతో ఒక మంచి చిత్రాన్ని నిర్మించవచ్చు.

తమిళ చిత్ర రంగంలో ప్రస్తుతం అదే జరుగుతూవుంది. మరి, తెలుగు రంగానికి ''ఆ మంచి రోజు'' ఎప్పుడు వస్తుందో!




పోయారు. అప్పటికిగాని జరిగిన విషయం ఏమిటో విచారిద్దామని తట్టిందిగాదు కలెక్టరు గారికి. నన్ను చూడగానే పి. ఏ. గారు ఇలాగయినారని చెప్పగా నన్ను లోపలికి రమ్మన్నారు. ఎదురుగా వెళ్లి నమస్కారంచేసి నేను వచ్చిన పని, జరిగిన పని చెప్పాను. ఆ ఫైలు తనకియ్యమని అడిగి తీసుకుని, ఆయనకూడ చూసి తూలి క్రిందపడిపోయినంత పని అయి నిలద్రొక్కుకుని, నన్ను కూర్చోమని చెప్పారు. అయోమయంగా వుంది నా పని. జన్మలో క్యాంపులకు పోగూడదని మనస్సులో ఒట్టువేసుకున్నాను.

అయిదు నిముషాలు ఆగి నా పేరు, హోదా అడిగారు. రంగారావు పంచాయితీరాజ్ సెక్రటేరియట్‌లో సెక్షన్ ఆఫీసర్ అని చెప్పాను. ''క్యాంపుకు యెప్పుడు? యెవరితో వచ్చార''ని అడిగారు. ఇదేమి ప్రశ్న అని నాలుగురోజుల క్రితం అంటే 18 వ తారీఖు బైల్దేరానని చెప్పాను. ''ఈరోజు తేది యెంతని'' అడిగారు. ''22 వ తారీఖు'' అని చెప్పి ఏమైనా తారీఖులు తప్పువేసానా అని ఆలోచించసాగాను. ''22 వ తారీఖు అంటే ఏ నెల 22 వ తారీఖు'' అని ఎదురుప్రశ్న వేసారు. ఈ ప్రశ్నతో నిజంగానే కలెక్టరుగారికి, మతిపోయిందని నిర్ధారణకొచ్చి,

## దీపావళి బహుమతి కథ

''ఆగష్టు 22 వ తారీఖు 1973 సం. అని'' అసహనంగా అన్నాను. కాలింగ్‌బెల్ గట్టిగానొక్కి ప్యూన్‌ని పిలిచారు. క్యాలెండరు తెమ్మన్నారు. ఇప్పుడు నావంతు అయింది చెమటలుకార్చటం. క్యాలెండర్‌మీద 1993 వ సం. వుంది. కళ్లు నులుముకున్నాను. నమ్మికలేక క్యాలెండర్ పేజీలన్నీ త్రిప్పాను. అన్నీ అంతే. తెల్లబోయాను. టేబిల్‌మీదున్న పేపర్ చూశాను. అదీ అంతే. కాళ్లు పట్టుతప్పిపోయాయి. కుర్చీలో నిర్జీవంగా కూలబడ్డాను.

వెంటనే కలెక్టరుగారు పోలీసువారికి ఫోనుచేసి, ఆఫీసులోకి పిచ్చివాడొకడు వచ్చాడు పట్టుకుపొమ్మని, మరో యిద్దరు ప్యూన్లను నేను కదలకుండా కాపలా వుంచారు. తల తిరిగింది. ఏం జరుగుతుందో ఆలోచించే స్థితిలో లేను. ఈ వార్త ఆఫీసంతా కార్చిచ్చులాగ వ్యాపించింది. అందరూ వింతగా కిటికీల నుండి చూస్తున్నారు నన్ను. పోలీసు అధికారులు వచ్చారు. నా గోల వినిపించాను. ''అయ్యా! కావాలంటే హైద్రాబాద్ ఫోనుచేసి కనుక్కోండి నేను ఫలానా అని.''

ఈమాటకు అందరూ ఘొల్లున నవ్వారు. ''ఇంకెక్కడి హైద్రాబాదయ్యా! ఆంధ్రా వచ్చి 18 ఏళ్లు అయితే!'' ఇందాక రోడ్డుమీద అంధులను చూసి నేను నవ్వాను. ఇప్పుడు నన్ను చూసి అంధులు నవ్వుతున్నారు. అప్పటికి నామాట తీసివేయలేక, ఆంధ్ర సెక్రటేరియట్‌కి నా డిపార్టుమెంటుకు ఫోనుచేసారు. కాసేపైన తరువాత వచ్చిన ఫోను సమాధానం విని అందరిని అవతరికినెట్టి ఎదురుచూడసాగారు. ఎవరికోసరమో.

నన్ను రంగారావుగా గుర్తుపట్టారు పంచాయితీరాజ్‌వారు. కానీ వాళ్లు నేను బైల్దేరే నాటికి ఎల్.డి.సి., టైపిస్టులు ఇప్పుడు సెక్షన్ ఆఫీసరు హోదాల్లో వున్నారు. అందరికీ ఆశ్చర్యం. మా పెద్దవాడు శీనుకూడ వచ్చాడు వాళ్లతో. వాడిప్పుడు ఏదో ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాట్ట. ఏ మార్పు లేని నన్ను చూసి ఆశ్చర్యపోయారు. ఇంటికి కబురెళ్లింది. నన్ను, నా సంసారాన్ని చుట్టుముట్టారు ప్రెస్‌వాళ్లు.

అసలు సంగతి మర్నాడు పేపర్లో వచ్చింది. నేను సత్తెనపల్లి బైల్దేరినవాడు 20—8—1973 పేరేచర్ల లెవెల్‌క్రాసింగ్ దగ్గర అర్థంకాని స్థితిలో బస్సు ఒకటి విచిత్రంగా ఊరికి దూరంగా తల్లక్రిందులుగా పడివుందని, దానిలోని మనుషుల జాడ తెలియలేదని. పదిరోజుల తరువాత శ్రీహరికోట నుంచి పిలుపు వచ్చింది నాకు. మరి బండి వేళ్ళైంది. వెళ్లొస్తాను.